వైభవంగా విజయదశమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా దసరా వేడుకలు అంబరాన్నంటాయి. పరకాల పట్టణంలో చెన్నకేశవస్వామి ఆలయం నుంచి రాముల వారి రథం ఊరేగింపు, జమ్మిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానం వద్ద జమ్మిపూజ కోసం ప్రజలు తరలివచ్చారు. అనంతరం పశువుల సంత స్థలంలో నిర్వహించిన రావణాసుర వధను తిలకించేందుకు స్థానికులు పోటెత్తారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, 'కుడా' చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై రిమోట్ సిస్టం ద్వారా రావణాసుర వధను ప్రారంభించారు. అలాగే కమలాపూర్ మండల కేంద్రంలో ప్రగతి యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుడిబండ వద్ద కోలాటం పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. అలాగే ఎల్కతుర్తి, ధర్మసాగర్, వేలేరు, కమలాపూర్, శాయంపేట, ఐనవోలు, దామెర, భీమదేవరపల్లి, నడికూడ, ఆత్మకూరు మండలాల్లో విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి.

- సాక్షి, నెట్‌వర్క్


పరకాల : పట్టణంలో రాములవారి రథాన్ని ఊరేగింపు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


శాయంపేటలో..


పరకాల : రావణాసుర వధను రిమోట్ సిస్టం ద్వారా ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


కమలాపూర్ : ప్రథమ బహుమతి అందుకుంటున్న రామాంజనేయ కోలాట బృందం


శాయంపేట : పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న సీఐ రంజిత్‌రావు, ఎస్సై పరమేశ్


ఐనవోలు : పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ


కమలాపూర్ : జమ్మి ఆకు తెంపుతున్న గ్రామస్తులు


ఆత్మకూరు : శోభాయాత్రలో భక్తులు..


శాయంపేటలో..


ధర్మసాగర్ : రిజర్వాయర్ వద్ద..


ఎల్కతుర్తిలో..

ఆధార్ కేంద్రం ప్రారంభమెప్పుడో?

- నాలుగేళ్లుగా ఎదురుచూపులు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

నడికూడ : పేరుకే మండలం.. పత్తా లేని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు.. కొన్ని కార్యాలయాలు స్థానికంగా ఉన్నప్పటికీ వాటి గురించి పట్టించుకోని పాలకులు, అధికారులు. ఇది నడికూడ మండలంలో నెలకొన్న పరిస్థితి. ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా పాలకులు, ఉన్నతాధికారులు పెడచెవిన పెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అయితే గతంలో మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఓ గదిని కేటాయించి శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంజునాథ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్‌కు ఆ కేంద్రాన్ని కేటాయించినట్లు అధికారులు ప్రకటించారు. అయితే నాలుగేళ్లు గడుస్తున్నా శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం కాకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆధార్ నమోదు కేంద్రానికి



మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రానికి కేటాయించిన గది

కేటాయించిన గదిని ఇటీవల తిరిగి అంగన్‌వాడీ కిచెన్‌షెడ్‌కు కేటాయించారు. మండలంలోని 14 గ్రామాల ప్రజలు కొత్త ఆధార్ కార్డు నమోదు, మార్పు, చేర్పులకు నిత్యం పరకాలకు లేదా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. పాలకులు, అధికారులు సైతం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం చేపట్టిన దరఖాస్తుతో పాటు, రేషన్ కార్డు పొందేందుకు ఆధార్‌కార్డు తప్పనిసరి అవడంతో ఆధార్ సేవలకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతున్నారు.

మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయం


ఎల్కతుర్తి : గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధికారులు, తదితరులు


ఐనవోలు : గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైద్యాధికారులు


కమలాపూర్ : గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్యులు

ఎల్కతుర్తి : స్వాతంత్య్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన శాంతి పోరాటం, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కొనియాడారు. గాంధీ జయంతి సందర్భంగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం అధికారులు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

శాయంపేట : మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద గురువారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పూలమాల, నూలు దండలు వేసి నివాళులర్పించారు.


శాయంపేట : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కమలాపూర్ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మునీందర్, ప్రసాద్, విజయ్‌కుమార్, శివకుమార్, యుగేందర్, రమేశ్ పాల్గొన్నారు.

ఐనవోలు : మండలంలోని అన్ని గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అధికారులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, యునాని డాక్టర్ సతీశ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు.

క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నర్సంపేట రూరల్ : చెన్నారావుపేటలోని జాగృతి స్కూల్‌లో 1999–2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు శుక్రవారం సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం నాడు తమకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, ప్రకాశ్, భిక్షపతి, హరిప్రసాద్, పూర్వవిద్యార్థులు కాసుల రవికుమార్, బాలకృష్ణ, రాజేశ్, రవి, అశోక్, కరుణాకర్, రాధిక, కవిత, కోరె దేవేంద్ర, చెవ్వ దేవేంద్ర, రజిత, భవానీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి



ఖానాపురం : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ఐనపల్లికి చెందిన బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గుగులోతు లక్ష్మణ్ నాయక్‌తోపాటు కొత్తూరుకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి సుదర్శన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడంతోపాటు ప్రజలను మోసం చేస్తోందని తెలిపారు. గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు వల్లెపు శ్రీనివాస్, బాధావత్ బాలకిషన్, తేజావత్ బాలునాయక్, సదర్‌లాల్, పూల్‌నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వేడుకలను విజయవంతం చేయాలి

నర్సంపేట : పట్టణంలోని కంఠమహేశ్వర ఆలయంలో ఈనెల 4 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీకంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవి, శ్రీరేణుక ఎల్లమ్మతల్లి, జమదగ్ని పండుగ వేడుకలను విజయవంతం చేయాలని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రామగోని సుధాకర్ కోరారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ గౌడ సంఘం సభ్యులను శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా గీత కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు ఐక్యతతో వేడుకలు నిర్వహించాలని కోరారు. మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, శ్రీనివాస్, సనత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న స్వదేశీ హస్తకళా మేళా

హన్మకొండ : హనుమకొండ ఎన్జీఓస్ కాలనీ రోడ్డులోని రెడ్డి మ్యారేజీ హాల్‌లో నిర్వహిస్తున్న స్వదేశీ హస్తకళా మేళా నగర వాసులను ఆకట్టుకుంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేతి వృత్తుల వారి ఉత్పత్తులు ఈ ప్రదర్శన, అమ్మకాల్లో ప్రదర్శించారు. పట్టు చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఒరిస్సా టై, డ్రై దుస్తుల సామగ్రి, ఒరిస్సా చీరలు, పశ్చిమ బెంగాల్ కాటన్ చీరలు, ఇతర చేతి వృత్తుల ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని, చేనేత వస్త్రాలపై 10 శాతం, హస్తకళా ఉత్పత్తులపై 20 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని డెబిట్, క్రెడిట్ కార్డులను అనుమతిస్తున్నామన్నారు.

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు పనిచేయాలి

న్యూశాయంపేట : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం కలిసికట్టుగా పనిచేయాలని ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు వరంగల్ చాప్టర్ కన్వీనర్ మౌలానా ఫసియోద్దీన్ ఖాస్మీ కోరారు. గురువారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోర్డు సూచనలను అనుసరిస్తూ ఆస్తుల డేటాను ఉమ్మీద్ పోర్టల్‌లో నమోదుకు సమాయత్తం కావాలన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఒక రోజు వర్క్ షాప్‌లో పేర్కొన్న అంశాలను వరంగల్ నుంచి పాల్గొన్న ఐదుగురు ప్రతినిధులు వివరించారు.

సేవ చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయం

ఆత్మకూరు : దేశానికి సేవ చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయమని ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని సరస్వతి సంస్కార కేంద్రంలో గురువారం ఆత్మకూరు ఉప మండల విజయదశమి ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయుధ పూజ చేసి భారత మాత, ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్‌జీ, గురూజీ చిత్రపటాలకు పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ హెడ్గేవార్ శతాబ్దం క్రితం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో స్థాపించిన ఆర్‌ఎస్‌ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. హిందూ సంఘటితం కోసం ఏర్పడిన సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు దేశభక్తి కలిగి ఉండి ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి సేవ చేసే తత్వాన్ని కలిగి ఉంటారన్నారు. భారతదేశ లక్ష్య సాధనకు కార్యకర్తలు కంకణబద్ధులు అవాలని



మాట్లాడుతున్న కాచం రమేశ్

పిలుపునిచ్చారు. వ్యాపారవేత్త ఉప్పుల రవికుమార్, ఖండకార్యవాహ విజయ్‌కుమార్, జిల్లా సహ కార్యవాహ ఉప్పునూతుల శంకర్, జిల్లా సంపర్క ప్రముఖ్ ఆర్ఎల్‌కే ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే అక్కంపేటలో జరిగిన ఉపమండల విజయదశమి ఉత్సవంలో జిల్లా ప్రచారక్ విఘ్నేష్, డాక్టర్ నవీన్‌కుమార్, జిల్లా ప్రచారప్రముఖ్ అంశాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర


ఐనవోలు : ఒంటిమామిడిపల్లిలో దుర్గామాత శోభాయాత్రలో మహిళల కోలాటాలు


కమలాపూర్ : దుర్గామాత శోభాయాత్ర..


శాయంపేటలో..

ఐనవోలు : మండల కేంద్రంతో పాటు ఒంటిమామిడిపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో భక్తులు తొమ్మిది రోజులపాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాగా ఆయా గ్రామాల్లో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. మహిళలు కోలాటాలతో శోభాయాత్ర నిర్వహించారు.

శాయంపేట : మండల కేంద్రంలోని కుమ్మరివాడలో ఏర్పాటు చేసిన దుర్గమాతను భక్తులు శుక్రవారం డప్పుచప్పుళ్లు, డీజే సౌండ్‌తో వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని తాళ్లకుంట చెరువులో నిమజ్జనం చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కమలాపూర్ : మండల కేంద్రంతో పాటు ఉప్పల్, మర్రిపల్లిగూడెం, గూడూరు, శనిగరం, దేశరాజుపల్లి, గుండేడు తదితర గ్రామాల్లో దుర్గామాత నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఊరేగించి ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

సంక్షిప్తంగా

బొడ్రాయి అలంకరణ



శాయంపేట : మండలంలోని మాందారిపేట గ్రామంలో గురువారం దసరా పండుగ సందర్భంగా బొడ్రాయిని (గ్రామ దేవత) పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బడుగు దామోదర్ ప్రత్యేకంగా అలంకరించారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు బడుగు రవీందర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ అశోక్, పద్మశాలి కులస్తులు చందనాల జనార్దన్, సాంబయ్య, సతీశ్, మల్లేశ్, మాజీ ఉపసర్పంచ్ భిక్షపతి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్, రజక సంఘం నాయకుడు పోశాలు, ముదిరాజ్ సంఘం నాయకులు సాయికుమార్, రాజాలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరకాల : కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ జెడ్పీటీసీ బొల్లె భిక్షపతిని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగితెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. భిక్షపతికి అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

గుడుంబా పట్టివేత


గుడుంబా ప్యాకెట్లు, నిందితులను చూపుతున్న సీఐ సంతోశ్

ఆత్మకూరు : గుడుంబా రవాణ చేస్తున్న ఇద్దరిని పట్టుకున్నట్లు సీఐ సంతోశ్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రేలకుంట గ్రామానికి చెందిన మూడు శారద 21 ప్యాకెట్లలో 42లీటర్ల గుడుంబాతో ఇదే గ్రామానికి చెందిన హలావత్ తిరుపతితో ఎక్సెల్ వాహనంపై ఆత్మకూరులో గుడుంబా విక్రయించేందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆత్మకూరు శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు. దీంతో గుడుంబా స్వాధీనం చేసుకుని ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు.

తప్పుల తడకగా రిజర్వేషన్లు

- ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రిజర్వేషన్లు తప్పుల తడకగా ఉన్నాయని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు ధ్వజమెత్తారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా తండాలను గ్రామపంచాయతీలుగా సాధించుకోగా ప్రస్తుత ఎన్నికల షెడ్యూల్ గిరిజనులకు నష్టం కలిగించేలా ఉందన్నారు. పంచాయతీలుగా ఉన్నతీకరించబడిన తండాల్లో బీసీ, ఎస్సీ రిజర్వేషన్ వస్తుందా అని ప్రశ్నించారు. లంబాడీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కపట తల్లి ప్రేమ చూపిస్తోందని మండిపడ్డారు. తక్షణమే ఎన్నికల షెడ్యూల్‌లో తండా పంచాయతీలకు ఎస్టీ రిజర్వేషన్లు తప్పనిసరి చేస్తూ సవరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు భానోతు లక్ష్మణ్, ధరావత్ భోజ్యా, తేజావత్ యాకూబ్, కొర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వాసు

దుర్గామాత లడ్డూ రూ.13,116

హన్మకొండ : టీఎన్జీఓస్ కాలనీలో నాగయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. శుక్రవారం లడ్డూకు వేలం నిర్వహించగా నెల్లుట్ల శరత్ చంద్ర కుటుంబ సభ్యులలు రూ.13,116కు దక్కించుకున్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875
9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాకేష్ వర్మ (S.R) : 9885438059 (హన్మకొండ)
వి. రాజ్‌కుమార్ యాదవ్ (S.R) : 9966290903 (హన్మకొండ)
ఎం. మధు (S.R) : 8639566261 (పరకాల)
ఎస్. నవీన్ (S.R) : 8919855163 (ఎల్కతుర్తి)